క్లుప్తంగా

కలగానే పేదోడి సొంతిళ్లు



నాగిరెడ్డిపేట: పేదోడి సొంతిళ్లు కలగానే మారిందని, ఎక్కడికెళ్లినా కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లే కనిపిస్తున్నాయని కాంగ్రెస్ ఎల్లారెడ్డి నియోజకవర్గం ఇన్‌చార్జి వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. హథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా గురువారం ఆయన గాంధారి మండలం పిస్కిల్ గుట్ట, పెద్ద గుజ్జుల్, చిన్న గుజ్జుల్, లొంకతాండ, దుర్గం, జెమినితండా, డప్పుతాండ, బిర్మల్ తాండ, కొత్తబాదితాండ, సోమారం, గోల్లడి గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఎమ్మెల్యే జాజాల సురేందర్‌కు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా పేదలందరికీ డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు.

వ్యాసరచన పోటీలు



బాన్సువాడ టౌన్: స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి జన్మదినం పురస్కరించుకుని ఏఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోనా బాన్సువాడ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ విద్యార్థులకు పరీక్షల ప్యాడ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎస్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అయ్యాల సంతోష్, సభ్యులు అశోక్, రమేష్, శ్రీశైలం, శ్రీకాంత్, సాయిలు, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సహకారం



రామారెడ్డి: ప్రభుత్వ బడుల్లో చదువుతున్న విద్యార్థులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని పీపుల్స్ ఫర్ ఇండియా స్వచ్ఛంద సంస్థ కృషి చేస్తుందని ఆ సంస్థ ప్రతినిధి సూరజ్ పబ్బతి తెలిపారు. గురువారం మండలంలోని గిద్ద ఉన్నత పాఠశాలలో పిపుల్స్ ఫర్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో వేమన 51 పద్యాలకు 61 పదాలను వినిపించిన పాఠశాలకు చెందిన లాస్య, శ్రీజ, సమీరలకు హెచ్‌ఎం భూమేష్ చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, మాణిక్యం, వసుధ, పీఈటీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో బోరుబావి తవ్వకం



నాగిరెడ్డిపేట: మండల కేంద్రం గోపాల్‌పేట మోడల్ స్కూల్‌లో జెడ్పీ నిధులతో బోరుబావి తవ్వకం పనులను గురువారం ఎంపీపీ రాజ్‌దాస్, జెడ్పీటీసీ మనోహర్‌రెడ్డి ప్రారంభించారు. మోడల్ స్కూల్‌లో నెలకొన్న తాగునీటి ఎద్దడిని త్వరలోనే పరిష్కరిస్తామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సిద్ధయ్య,పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత, ఎస్ఎంసీ చైర్మన్ కిష్టయ్య, మండల కో ఆప్షన్ సభ్యుడు షాహెద్‌పాషా, నాయకులు కిరణ్‌కుమార్, సంతోష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

త్వరలో దవాఖానా ప్రారంభం



ఎల్లారెడ్డి: మున్సిపాలిటి పరిధిలోని గండిమాసానిపేటలో నిర్మించిన బస్తీ దవాఖాన పనులను మున్సిపల్ చైర్మెన్ కుడుముల సత్యనారాయణ గురువారం పరిశీలించారు. పనులు పూర్తి దశకు చేరుకున్నాయని త్వరలోనే ఎమ్మెల్యే జాజాల సురేందర్ ప్రారంభిస్తారని తెలిపారు.

ఫిజియోథెరఫీతో సత్ఫలితాలు



బాన్సువాడ రూరల్: దివ్యాంగ విద్యార్థులకు రోజూ ఫిజియోథెరపీ చేయిస్తే సత్ఫలితాలు వస్తాయని డాక్టర్ గంగాధర్ పేర్కొన్నారు. గురువారం స్థానిక భవిత కేంద్రంలో పలువురు దివ్యాంగ విద్యార్థులచే వ్యాయాయం చేయించారు.

వన్యప్రాణుల దాహం తీరేదెలా?

- సాసర్ పిట్లలో నీరు నింపని అటవీశాఖ సిబ్బంది
- నీటి కోసం అడవి జంతువులు గ్రామాల్లోకి వస్తాయని జనం ఆందోళన



అడివిలింగాల అటవీ ప్రాంతంలో నీరు లేక ఖాళీగా ఉన్న సాసర్‌పిట్

ఎల్లారెడ్డిరూరల్: అటవీ ప్రాంతాల్లో ఉన్న వన్య ప్రాణుల దాహార్తిని తీర్చేందుకు అటవీశాఖ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సాసర్ పిట్లలో నీరు నింపడం పూర్తిగా మానేశారు. దీంతో నీటి కోసం అడవి జంతువులు అటవీ ప్రాంతానికి సమీపంలో ఉన్న పొలాలు, గ్రామాల్లోకి వచ్చే అవకాశం ఉందని పలు గ్రామాలకు చెందిన వారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో 90 హెక్టార్ల పరిధిలో అటవీ ప్రాంతం ఉండగా వీటి పరిధిలో ఎనిమిది అటవీ శాఖ రేంజ్ కార్యాలయాలు ఉన్నాయి. కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, మాచారెడ్డి, పిట్లం, గాంధారి, నాగిరెడ్డిపేట తదితర మండలాల పరిధిలో గల అటవీ ప్రాంతంలో 212 సాసర్ పిట్లు ఉన్నాయి. వీటిలో నీటిని నింపి జంతువుల దాహార్తిని తీర్చాల్సి ఉంది. అయితే ఇప్పటి వరకు అటవీశాఖ సిబ్బంది వాటిలో నీటిని నింపిన దాఖలాలు లేవు.

సాసర్‌పిట్లలో నీటిని నింపాలి



అటవీ ప్రాంతంలోని సాసర్‌పిట్లలో నీరులేక పోవడంతో జంతువులు పరిసర ప్రాంతాలలోని పొలాలు, గ్రామాల్లోకి వస్తాయి. అధికారులు స్పందించి సాసర్ పిట్లలో నీటిని నింపాలి.

– కుంచెం పోచయ్య, అడవిలింగాల గ్రామం

వృథాగా..



జంతువుల తాగునీటి కోసం ఏర్పాటు చేసిన సాసర్ పిట్లు వృథాగా ఉన్నాయి. వన్య ప్రాణులకు ఇబ్బందులు కలగకుండా అందులో నీటిని నింపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి.

– ఈడిగి విష్ణు, అడివిలింగాల గ్రామం

రెండు రోజుల్లో నీటిని నింపుతాం

అటవీ ప్రాంతాల్లో జంతువుల తాగు నీటి కోసం ఏర్పాటు చేసిన సాసర్ పిట్లలో రెండు రోజుల్లో నీటిని నింపేందుకు చర్యలు తీసుకుంటాం.

– ఓంకార్, ఫారెస్ట్ రేంజ్ అధికారి,ఎల్లారెడ్డి

రోడ్డు వెడల్పు పనులు ప్రారంభం



భిక్కనూరులో కొనసాగుతున్న కూల్చివేతలు

భిక్కనూరు: మండల కేంద్రంలోని పాత జాతీయ రహదారి వెడల్పు పనులను గురువారం సర్పంచ్ తునికి వేణు ప్రారంభించారు. రహదారి ఇరువైపులా 55 అడుగులు ఉండాలని ఇది వరకే గ్రామ సభ తీర్మానించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా పనులను ప్రారంభించారు. పనులను బీఆర్ఎస్ నేత బోండ్ల రాంచంద్రం, విండో చైర్మన్ గంగల భూమయ్య, వార్డు సభ్యురాలు లావణ్య, శేఖర్ పనులను అడ్డుకున్నారు. ముందస్తుగా నోటీసులు ఇవ్వకుండా రోడ్డు వెడల్పు పనులు ఎలా చేపడతారంటూ సర్పంచ్ వేణు, ఉపసర్పంచ్ బోడ నరేశ్, ఈవో సదాశివ్‌తో వారు వాగ్వాదానికి దిగారు. పోలీసులు అక్కడికి చేరుకుని ఇరు వర్గాలను సముదాయించారు. అక్కడికి వచ్చిన కాంగ్రెస్ నేత గజ్జె సురేశ్ తన ఇంటి నుంచే రోడ్డు వెడల్పు పనులు ప్రారంభించాలని, పట్టణం అభివృద్ధి జరిగితే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



లింగంపేటలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఐకేపీ సిబ్బంది



పిట్లంలో పాలాభిషేకం చేస్తున్న సిబ్బంది

లింగంపేట: పే స్కేల్ అమలుకు సీఎం కేసీఆర్ హామీ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ లింగంపేట ఐకేపీ కార్యాలయం వద్ద గురువారం సిబ్బంది కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సెర్ప్ ఉద్యోగులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు పెంచుతామని సీఎం ప్రకటించడం పట్ల హర్షణీయం అన్నారు. కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాస్, సీసీలు, సిబ్బంది పాల్గొన్నారు.

పిట్లం: మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో సిబ్బంది సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. పే స్కేల్‌ను అమలు చేయడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో ఏపీఎం శిరీష, సిబ్బది శాంత, ఉత్తమ్, హన్మండ్లు, ముత్యం రెడ్డి, అంజయ్య తదితరలు పాల్గొన్నారు.

సదాశివనగర్: మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయం వద్ద సిబ్బంది సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఐకేపీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాజిరెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ నుంచి పే స్కేల్ అమలు చేస్తున్నట్లు ప్రకటించడం హర్షణీయం అన్నారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు కుంట రజిత, సీసీలు గొర్రె రాములు, అంజయ్య, లింగం, నరేందర్ రెడ్డి, కృష్ణాంజలి, సౌజన్య, అకౌంటెంట్ రమేశ్, సుజాత పాల్గొన్నారు.

కంటి పరీక్షల కోసం ఆహ్వాన పత్రికల పంపిణీ





కాటేపల్లిలో ఆహ్వాన పత్రికలను పంపిణీ చేస్తున్న సిబ్బంది, పిట్లం కంటి వెలుగు కేంద్రంలో తహసీల్దార్

పెద్దకొడప్‌గల్: కంటి వెలుగు కేంద్రాలకు వచ్చి పరీక్షలు చేయించుకోవాలని కోరుతూ వైద్య సిబ్బంది మండలంలోని కాటేపల్లిలో గురువారం సర్పంచ్ విఠల్‌తో కలిసి స్థానికులకు ఆహ్వాన పత్రికలు పంపిణీ చేశారు. ఏఎన్ఎం లక్ష్మి మాట్లాడుతూ కంటి సమస్యలున్న వారు తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

సద్వినియోగం చేసుకోవాలి

పిట్లం: దృష్టిలోపం ఉన్న వారు కంటి పరీక్షలు చేయించుకోవాలని తహసీల్దార్ రాంమోహన్‌రావ్ సూచించారు. గురువారం ఆయన స్థానిక ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న కేంద్రాన్ని తనిఖీ చేశారు.

కంటి పరీక్షలు తప్పనిసరి

నాగిరెడ్డిపేట: 18 ఏళ్లు నిండిన వారందరూ తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని నాగిరెడ్డిపేట సర్పంచ్ సునీతరెడ్డి కోరారు. గురువారం ఆమెతో పాటు సిబ్బంది ఇంటింట తిరిగి ప్రజల్లో అవగాహన కల్పించారు.

సుకన్య సమృద్ధితో ఆర్థిక భరోసా



నాగిరెడ్డిపేట: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తు న్న సుకన్య సమృద్ధి యోజన పథకం ఆడ పిల్లలకు ఆర్థిక భరోసా ఇస్తుందని తపాలాశాఖ ఇన్‌స్పెక్టర్ శ్రవణ్‌కుమార్ పేర్కొన్నారు. నాగిరెడ్డిపేటలో గురువారం తపాలాశాఖ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సబ్ పోస్ట్‌మాస్టర్ హరిప్రసాద్, కార్యదర్శి కార్తీక్, బీపీఎంలు నరేందర్, జాఫర్, చంద్రశేఖర్, విజయ, నాగరాజు పాల్గొన్నారు.

తపాలా సేవలు సద్వినియోగం చేసుకోవాలి

పిట్లం: తపాల శాఖ ద్వారా అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సబ్ పోస్ట్ మాస్టర్ మోహ్మద్ ఆసీఫ్ అలీ సూచించారు. ఆయన మండల కేంద్రంలోని తపాలా కార్యాలయం వద్ద గురువారం సిబ్బందితో కలిసి సేవింగ్ బ్యాంక్ ఖాతా, సుకన్య సమృద్ధి యోజన, బీమా తదితర వాటి గురించి స్థానికులకు వివరించారు. కార్యక్రమంలో బీపీయంలు చంద్రశేఖర్ గౌడ్, ప్రతాప్, మోనిక తదితరులు పాల్గొన్నారు..

అసెంబ్లీ ముట్టడికి తరలిన ఏఎన్‌ఎంలు



హైదరాబాద్‌లో అరెస్టు అయిన జిల్లాకు చెందిన ఏఎన్ఎంలు

కామారెడ్డి టౌన్: వైద్య ఆరోగ్యశాఖలో విధులు నిర్వహిస్తున్న రెండో ఏఎన్ఎంలకు ఎలాంటి పరీక్షలు నిర్వహించకుండా క్రమబద్ధీకరించాలని కోరుతూ గురువారం తలపెట్టిన చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి జిల్లా నుంచి పలువురు తరలివెళ్లారు. వారిని హైదరాబాద్ పోలీసులు పోలీస్ అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. 18 ఏళ్ల నుంచి విధులు నిర్వహిస్తున్నా ఉద్యోగ భద్రత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బాల్‌రాజు, ఉపాధ్యక్షుడు దశరత్ పాల్గొన్నారు.

వీఆర్ఏ ఆత్మహత్యకు ప్రభుత్వం బాధ్యత వహించాలి



ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

దోమకొండ: మండలంలోని అంచనూరు గ్రామంలో వీఆర్ఏ దేవరాజ్ ఆత్మహత్యకు ప్రభుత్వం బాధ్యత వహించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి అబ్రబోయిన స్వామి డిమాండ్ చేశారు. గురువారం ఆయన మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ నాయకులు, వీఆర్ఏలతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో వీఆర్ఏ ఆత్మహత్య చేసుకున్నాడని పేర్కొన్నారు. అసేంబ్లీ సాక్షిగా సీఎం కేసీఆర్ వీఆర్ఏలకు పేస్కేలు అమలు చేస్తానని చెప్పి మోసం చేశాడని ధ్వజమెత్తారు. వీఆర్ఏ కుటుంబానికి రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇచ్చి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సీతారం మధు, ప్రసాద్, ఎస్కే మహమ్మద్, నీల నర్సింలు, అహ్మద్, భూపాల్, స్థానిక వీఆర్ఏలు నర్సింలు, శ్రీనివాస్, స్వామి, క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

క్రీడా సమాచారం

క్రీడా ప్రాంగణాల ప్రారంభం



బొల్లారంలో ప్రాంగణాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ

నాగిరెడ్డిపేట: మండలంలోని చీనూర్, బొల్లారం గ్రామాలలో గురువారం ప్రజాప్రతినిదులు, అధికారులు గ్రామీణ క్రీడా ప్రాంగణాలను ప్రారంభించారు. ఎంపీపీ రాజ్‌దాస్, జెడ్పీటీసీ మనోహర్‌రెడ్డి, అయా గ్రామాల సర్పంచ్‌లు సౌందర్య, వీణతో కలిసి క్రీడాప్రాంగణాల వద్ద పూజలు నిర్వహించి అనంతరం స్థానికులతో కలిసి కబడ్డీ ఆడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ లావణ్య, ఎంపీడీవో రఘు, ఎంపీవో మల్లిఖార్జున్, ఏపివో సాయిలు,టీఏ సంతోష్,పంచాయితీ కార్యదర్శులు సరేందర్, సంతోష్, పీఈటీ నరేష్‌రెడ్డి పాల్గొన్నారు.


హ్యాండ్‌బాల్ పోటీల్లో ప్రతిభ



సాయికుమార్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

కామారెడ్డి అర్బన్: కామారెడ్డి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విద్యార్థి ఎం.సాయికుమార్ చెన్నైలో నిర్వహించిన జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబర్చి రెండో స్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపాల్ కిష్టయ్య తెలిపారు. అధ్యాపకులతో కలిసి ప్రిన్సిపాల్ అభినందించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ సాయికుమార్ ప్రతిభ చూపుతున్నారని ఆనందం వ్యక్తం చేశారు. కళాశాల క్రీడల విభాగం ఇంచార్జి జి.శ్రీనివాస్‌రావు, వైస్ ప్రిన్సిపాల్ ఎం.చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు దుస్తుల పంపిణీ



తాడ్వాయి: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం రాత్రి తాడ్వాయికి చెందిన ఎరవటి గంగవ్వ జ్ఞాపకార్థం కబడ్డీ క్రీడాకారులకు ఆమె కుమారుడు ఎరవటి రవి క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపన కరపత్రాల ఆవిష్కరణ



బాన్సువాడ టౌన్: పట్టణంలోని కోటదుర్గాదేవి ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి సంబంధించిన కరపత్రాలను గురువారం బాన్సువాడలో డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ సుదర్శన ఆశ్రమ స్వామిజీ మాట్లాడుతూ 21 నుంచి 25వ తేదీ వరకు కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో నాయకులు అంజిరెడ్డి, పాత బాలకృష్ణ, ఎజాస్, వెంకట్‌రాంరెడ్డి, మోహన్‌నాయక్, పిట్ల శ్రీధర్, ఆలయ కమిటీ అధ్యక్షుడు ఉప్పరి లింగం, సభ్యులు కాశీనాథ్, పత్తి మహేందర్ పాల్గొన్నారు.

విద్యార్థులు కోటగిరి దేవాలయ సందర్శన



రాజంపేట: మండలంలోని ఆరెపల్లి తండాకు చెందిన ప్రాథమిక పాఠశాల విద్యార్థులు దంతెపల్లి సమీపంలో ఉన్న శ్రీ కైలాస కోటగిరి స్వామి దేవస్థానాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేసినట్లు పాఠశాల హెచ్‌ఎం బాలాజి తెలిపారు. కార్యక్రమంలోఎస్ఎంసీ చైర్మన్ సభావత్ భిఖ్యా, రవందర్, పీర్యా నాయక్, దల్యానాయక్, కేతావత్ రాంసింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

సదాశివనగర్: మండలంలోని ఉత్తునూర్ శ్రీ ఖండేరాయ ఆలయ వార్షికోత్సవాల్లో భాగంగా గురువారం సహస్ర ఘటాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ మోతె సాయవ్వ రాములు, ఎంపీటీసీ రాంచందర్ రావు, ఉప సర్పంచ్ శివపాటిల్, వీడీసీ చైర్మన్ రాజేశ్ పాటిల్, విండో చైర్మన్ ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

అన్నాసాగర్‌లో శివుడి విగ్రహ ప్రతిష్ఠాపన

ఎల్లారెడ్డిరూరల్: మండలంలోని అన్నాసాగర్‌లో గురువారం శివుడి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ప్రతిష్ఠించిన శివుడి విగ్రహం వద్ద సర్పంచ్ నాగరాజు ప్రత్యేకంగా పూజలు, అభిషేకాలు, హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్మెన్ దఫేదార్ రాజు, జెడ్పీటీసీ ఉషాగౌడ్, ఎంపీపీ మాధవి, మార్కెట్ కమిటీ చైర్మెన్ కాశి నారాయణ తదితరులు హాజరయ్యారు.

నెమ్లి సాయిబాబా ఆలయానికి పాదయాత్ర



మద్నూర్: మండల కేంద్రం నుంచి పలువురు భక్తులు గురువారం నెమ్లిలోని సాయిబాబా ఆలయానికి పాదయాత్రగా బయలుదేరారు. సర్పంచ్ దరాస్ సురేష్, ఆలయ కమిటీ అధ్యక్షుడు ప్రకాశ్ పూజలు నిర్వహించి పాదయాత్ర ప్రారంభించారు. పంటలు బాగా పండాలని యాత్ర చేపట్టినట్లు వారు పేర్కొన్నారు.

భీమేశ్వరాలయంలో హోమం

తాడ్వాయి: మండలంలోని సంతాయిపేట్ భీమేశ్వరాలయంలో గురువారం హోమం నిర్వహించారు. అంతకు ముందు ఆలయంలో అభిషేకం, కుంకుమార్చన చేశారు.

హుండీ ఆదాయం రూ.6.15 లక్షలు

భిక్కనూరు: దక్షిణ కాశీగా పేరొందిన భిక్కనూరు శ్రీ సిద్ధరామేశ్వరాలయం హుండీని లెక్కించారు. నాలుగు నెలల్లో రూ.6.15 లక్షలకు పైగా ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో శ్రీధర్, ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ మహేందర్‌రెడ్డిలు తెలిపారు.

నేడు సంతోషిమాత ఆలయ వార్షికోత్సవం

మద్నూర్: మండల కేంద్రంలోని సంతోషిమాతా 36వ ఆలయ వార్షికోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు సంతోషి తెలిపారు. ప్రత్యేక పూజలు, హోమం, యజ్ఞం, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం



నిజాంసాగర్: మండలంలోని అవుసులతాండలో నూతనంగా నిర్మించిన సేవలాల్ మహారాజ్, జగదాంబదేవి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం వైభవంగా ప్రారంభించారు. మూడు రోజుల పాటు విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ చెందర్‌రాథోడ్ తెలిపారు. ఈ సందర్భంగా రోజూ యజ్ఞం, అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.

సంక్షిప్తం

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

పిట్లం: కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు సంబంధించిన చెక్కులను జెడ్పీటీసీ అరికెల శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గురువారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లక్ష్మారెడ్డి, నాయకులు విజయ్, నార్సగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మృతి

కామారెడ్డి టౌన్: మున్సిపల్ మాజీ కౌన్సిలర్ తేజపు రాజేందర్ అనారోగ్యంతో మృతి చెందాడు. 2005 నుంచి 2010 వరకు ఆయన కౌన్సిలర్‌గా పని చేశారు. ఆయన మృతిపట్ల పలువురు బీఆర్ఎస్, కాంగ్రెస్, ఇతర పార్టీ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

లారీ కిందపడి ఆవు..

తాడ్వాయి: మండలంలోని ఎర్రాపహాడ్ వద్ద గురువారం లారీ కిందపడి ఆవు మృతి చెందింది. ఆవు విలువ రూ.1.10 లక్షలు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కొంపల మల్లయ్య కోరారు.

జోరుగా చెరుకు క్రషింగ్

సదాశివనగర్: మండలంలోని అడ్లూర్‌ఎల్లారెడ్డి గాయత్రి షుగర్స్ ఫ్యాక్టరీలో చెరుకు క్రషింగ్ ముమ్మరంగా కొనసాగుతుంది. బుధవారం నాటికి 3.12 లక్షల టన్నులకు పైగా క్రషింగ్ జరిగినట్లు ఫ్యాక్టరీ వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ రావు తెలిపారు.

టీఎన్‌జీవోస్ సభ్యత్వం తీసుకున్న ఉద్యోగులు

కామారెడ్డి అర్బన్: టీఎన్‌జీవోస్ సభ్యత్వాన్ని జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయం సిబ్బంది గురువారం స్వీకరించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల వెంకట్‌రెడ్డి, కార్యదర్శి బి.సాయిలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఎం.దేవరాజ్, లక్ష్మణ్, గణేష్, రాజేశ్వర్, రాజ్‌కుమార్, కిషన్, శ్రీకాంత్, సాయినాథ్, శాంతయ్య, ఎ.శేఖర్, ఎల్.శివకుమార్ పాల్గొన్నారు.

ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

సదాశివనగర్: మోడల్ స్కూల్‌లో ప్రవేశం కోసం 15వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ బానుమతి తెలిపారు. 6వ తరగతిలో వంద సీట్లు, ఏడు నుంచి పదో తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేస్తామని వెల్లడించారు.

బీసీ సంక్షేమ క్యాలెండర్ ఆవిష్కరణ

కామారెడ్డి అర్బన్: బీసీ సంక్షేమ సంఘం క్యాలెండర్‌ను గురువారం కామారెడ్డి డీఎస్పీ సురేష్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సావ శివరాములు, నాయకులు ఎం.మోహనాచారి, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు సిరిగాద లక్ష్మినర్సింలు పాల్గొన్నారు.

రైతుబంధు క్యాలెండర్..

నాగిరెడ్డిపేట: రైతుబంధు క్యాలెండర్‌ను ఎంపీపీ రాజ్‌దాస్, జెడ్పీటీసీ మనోహర్‌రెడ్డి మండల వ్యవసాయాధికారులతో కలిసి గురువారం ఆవిష్కరించారు. ఏవో విజయశేఖర్, మాల్తుమ్మెద సొసైటీ చైర్మన్ నర్సింలు, మండల కో ఆప్షన్ సభ్యుడు షాహెద్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సిద్ధయ్య, ఏఈవోలు బబిత, దివ్య, విఘ్నేష్ పాల్గొన్నారు.

రాజంపేట: మండల కేంద్రంలోని రైతువేదిక భవనంలో రైతుబంధు అధ్యక్షుడు జూకంటి మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వ్యవసాయశాఖ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏవో జోత్స్న, పీఏసీఎస్ డైరక్టర్లు చింతల సునీత, బసవయ్యచ చింతల స్వామి, భిక్షపతి పాల్గొన్నారు.